# పేకాట స్థావరాలపై కొండమల్లేపల్లి పోలీసులు మెరుపు దాడి



కొండమల్లేపల్లి, జూలై 4 మనసాక్షి :
నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను కొంత నగదును పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన కొండమల్లేపల్లి మండలం కేత్య తండా నుండి రాముని గుండ్ల తండాకు వెళ్లే దారిలో ఓ గుట్ట చాటున కొంతమంది పేకాట ఆడుతున్నారని నెమ్మదిగా సమాచారంతో దాడి చేసి శుక్రవారం పట్టుకోవడం జరిగింది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గుట్ట చాటున కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు చేశామని తెలిపారు. ఐదుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. మరో నలుగురు పరారైనారు. పేకాట ఆడుతున్న వారి నుండి 31 వేలు నగదు, ఐదు సెల్ ఫోన్లు, మూడు బైకులు, రెండు సెట్లు పేకాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. పరారులో ఉన్న వారిని తొందరలో పట్టుకోవడం జరుగుతుంది అని తెలిపారు

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తుల అరెస్ట్..!



కుల్కచర్ల, జులై 04,మన సాక్షి:
భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరియు ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో పుట్టా పహాడ్ గ్రామంలో మే నెలలో ధ్వంసం చేశారని దళిత సంఘాలు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి ధ్వంసం చేసిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలియజేశారు. స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పుట్టా పహాడ్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ ప్రమాదవశత్తు చనిపోయాడు అతని శ్రద్ధాంజలి కోసం వారి కుటుంబ సభ్యులు ఒక బ్యానర్ ని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేస్తే, ఆ బ్యానర్ పెట్టి చాలా రోజులైనా ఇంకా తీయలేదని అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బ్యానర్లు తీసి పక్కన మడత చేసి పెట్టాడు. తమ్ముడు బ్యానర్ను తీసినందుకు కోపం పెంచుకున్న హర్షవర్ధన్ అన్న సంగరమోనీ బ్రహ్మం(%ఝ%1) తండ్రి అంజయ్య, ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ.... అసాంఘిక చర్యలకు పాటుపడితే తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకెక్కడ కూడా ఇలాంటి అసాంఘిక చర్యలు చేస్తే ఉపేక్షించే లేదని అన్నారు. ప్రముఖమైన విగ్రహాల దగ్గర మరియు ప్రత్యేకమైన కూడలిల దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. లేదంటే ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని తొందరగా చేదించడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క కేసులో చురుకుగా ఇన్వెస్టిగేషన్ చేసి తొందరగా నిందితులను గుర్తించినందుకు కుల్కచర్ల స్థానిక ఎస్సై రమేష్ కుమార్ ను, పిసి ఆంజనేయులు, పిసి రమేష్ మరియు హెచ్ జి అంజలయ్యలను అభినందించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి


## - సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చ మద్దతు



మిర్యాలగూడ,జులై 04, మన సాక్షి:
కార్మిక రైతంగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఈ నెల 9న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారని దానిని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. వ్యవసాయాన్ని ప్రైవేట్ రంగాలకు అప్పచెప్పేందుకు అనేక కుట్రలు చేసిందని దానికి వ్యతిరేకంగా అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశామని గుర్తు చేశారు. రైతుల ఆందోళనకు దిగివచ్చి మోడీ కొత్త రైతన్న చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించి, దొంగ దారిన మళ్లీ అమలు చేసినందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ చట్టాలు అమలు కాకుండా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. పంటలకు కనీస మద్దతు ధర అందేలా చట్టం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం లో కనీస వేతనం 6 వందలు ఇవ్వాలని, పని దినాలు పెంచాలని కోరారు.కార్మిక, కూలీల వ్యతిరేకంగా అమలు చేస్తున్న చట్టాలను నిరసనగా 9న సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారు.
దీనికి మద్దతు తెలిపారు. సమ్మెలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఈ ఐ కె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, తెలంగాణ రాష్ట్ర సంఘం జిల్లా ఆర్గనైజింగ్ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రేమిడాల పరుశురాములు, బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, చౌగాని వెంకన్న, రామకృష్ణ, వాడపల్లి రమేష్, రవి నాయక్, భాషా తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## - సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చ్ మద్దతు



మిర్యాలగూడ,జులై 04, మన సాక్షి:
కార్మిక రైతంగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఈ నెల 9న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారని దానిని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శు క్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. వ్యవసాయాన్ని ప్రైవేట్ రంగాలకు అప్పచెప్పేందుకు అనేక కుట్రలు చేసిందని దానికి వ్యతిరేకంగా అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశామని గుర్తు చేశారు.
ౖతుల ఆందోళనకు దిగివచ్చి మోడీ కొత్త రైతన్న చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించి, దొంగ దారిన మళ్లీ అమలు చేసినందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ చట్టాలు అమలు కాకుండా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. పంటలకు కనీస మద్దతు ధర అందేలా చట్టం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం లో కనీస వేతనం 6 వందలు ఇవ్వాలని, పని దినాలు పెంచాలని కోరారు.కార్మిక, కూలీల వ్యతిరేకంగా అమలు చేస్తున్న చట్టాలను నిరసనగా 9న సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారు.దీనికి మద్దతు తెలిపారు. సమ్మెలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఈ ఐ కె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య,
తెలంగాణ రాష్ట్ర సంఘం జిల్లా ఆర్గనైజింగ్ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రేమిడాల పరుశురాములు, బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, చౌగాని వెంకన్న, రామకృష్ణ, వాడపల్లి రమేష్, రవి నాయక్, భాషా తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్

## అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి

హైదరాబాద్,జులై 4: ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు. 2024లో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ.. రూ.1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ.101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేస్తున్నారు. ప్రధానంగా బ్యాంక్ యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ.100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలపై ఈడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

# ఈద్గాను వివాదాస్పద నిర్మాణంగా గుర్తించలేం

## శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై హైకోర్టు కీలక నిర్ణయం

ప్రయాగ్‌రాజ్,జులై 4మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై అలహాబాద్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఆ జన్మభూమిలో షాహి ఈద్గా మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. ఈ మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలం టూ హిందువాదులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తొసిపుచ్చింది. ప్రస్తుతం ఈ కేసును సింగిల్ జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం విచారిస్తుంది. ఈ కేసులో హిందువుల వైపు నుంచి ప్రస్తుతం 18 పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

# ఘనంగా కోణిజేటి రోశయ్య జయంతి..!



మిర్యాలగూడ, జూలై 4 మనసాక్షి: మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కోణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం మిర్యాలగూడ ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పలువురుకోణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తిరునగరు భార్గవ్,రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యకులు కర్నాటి రమేష్ , మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్యకులు గౌరు శ్రీనివాస్, యువజన అధ్యక్షులు గుండా నాగరాజు, జిల్లా సంఘం కోశాధికారి జయిని రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి పాండురంగయ్య, గందె రాము , గుడిపాటి నవీన్ ,లక్ష్మణ్, రాములు, ఆయిల్ శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం పెద్దలు మరియు మరియు వాసవి క్లబ్ సభ్యులు

# ఘనంగా దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి



మిర్యాలగూడ, జులై 04, మన సాక్షి:
పట్టణంలోని బీసీ భవనంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు.అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు,బీసీ సంఘం నాయకులు, జ్వాలా, కస్తూరి ప్రభాకర్,బంటు కవిత, కే సురేష్ యాదవ్, ఊరి బండి శ్రీనివాస్, పున్న రాములు, కేపీ రాజు ఈశ్వర చారి, సత్య ప్రకాష్ నాయుడు, వెంకటేశ్వర్లు , సిరిసాల శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ రాజు, భరత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ మెస్ కాస్మెటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి




మిర్యాలగూడ,జులై 04, మన సాక్షి:
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన హాస్టల్ విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు.అనంతరం ఈ ధర్నాలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన హాస్టల్ విద్యార్థులకు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గిరిజన కళాశాల హాస్టల్ విద్యార్థులకు గత డిసెంబర్ నుంచి ప్రస్తుత జూన్ వరకు మెస్ కాస్మెటిక్ చార్జీలు విద్యార్థులు విడుదల చేయకుండా గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం మంచిది కాదన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో,గిరిజన వసతి గృహాలలో వంద శాతం ఫలితాలు సాధించిన గిరిజన విద్యార్థుల పొట్ట కొట్టడం ముఖ్యమంత్రి కీ న్యాయ మా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు.తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న గిరిజన హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలు విద్యార్థులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ వసతి గృహాలకు సొంత భావనాలు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్, వీరన్న,అంజి,రంగ, తదితరులు పాల్గొన్నారు